ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



పక్కనే కృష్ణా నది ఉన్నా..ప్రజలకు గుక్కెడు నీరు కరువు

కూటమి పాలన వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

విజయవాడ: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని భవానిపురం పాత 41వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఎండి. ఇర్ఫాన్ అధ్వర్యంలో వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు,మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. హరిజనవాడ, అవుట్ ఏజెన్సీ, రంగూన్ సాహెబ్ వీధి, ప్రెసిడెంట్ వీధి, మసీదు వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు,మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యపై కూడా వెలంపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.